అశ్వరావుపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

## ధాన్యాన్ని వెంటనే తరలించాలి

### అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

రఘునాథపల్లి, డిసెంబర్ 12 : గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సూచించారు. మండలంలోని ఖిలాషాపురం, అశ్వరావుపల్లి గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఆపకుండా వెనువెంటనే తరలించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం, రైతుల వివరాలను అన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్‌వో రోజారాణి, డీఎం సివిల్ సప్లయ్ అధికారి ప్రసాద్, ఏపీఎం సారయ్య, ఐఆర్ బలరాం, రైతులు పాల్గొన్నారు.

మాతాశిశు సంక్షేమ దవాఖానలో అన్నదానం చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

## మాతాశిశు సంక్షేమ దవాఖానలో అన్నదానం

దేవరుప్పుల, డిసెంబర్ 12 : జనగామలోని మాతాశిశు సంక్షేమ దవాఖానలో మంగళవారం దేవరుప్పుల లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు గోలి ఉప్పల్‌రెడ్డి గర్భిణులకు, బాలింతలకు, వారి సహాయకులకు అన్నదానం చేశారు. జనగామ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్ పేర జరుగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా గోలి ఉప్పల్‌రెడ్డి తన కుమార్తె గోలి సింధు పుట్టిన రోజు పురస్కరించుకుని ఈ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దవాఖానలో 300మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ జైన రమేశ్, పూర్వ గవర్నర్ కనన పరశురాములు, దేవరుప్పుల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఈదునూరి నర్సింహారెడ్డి, కార్యదర్శి బూత్కూరు అశోక్‌రెడ్డి, కోశాధికారి గోలి పెద ఉప్పల్‌రెడ్డి, జనగామ లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## 'నిధుల అక్రమాలపై లెక్క తేల్చాలి'

దేవరుప్పుల, డిసెంబర్ 12 : ధరావత్ తండాలో గత ఐదేళ్లుగా గ్రామ పంచాయతీ నిధుల వినియోగంలో అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ధరావత్ రవీందర్ ఆరోపించారు. ఈ విషయంలో మంగళవారం ఐదేళ్లుగా కేటాయించిన నిధులు, ఖర్చు చేసిన నిధులపై సంబంధిత వివరాలు కావాలని ఆయన పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణికి సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి మాట్లాడుతూ తాను వారం రోజుల్లో వివరాలు సమర్పిస్తానని వారికి తెలిపారు. కార్యక్రమంలో ఓయూ జేఏసీ విద్యార్థి నాయకులు పృథ్వీరెడ్డి, కాంగ్రెస్ నాయకులు దేవానాయక్, కిషన్, లక్ష్మణ్, పార్టీ మహిళా అధ్యక్షురాలు సావిత్రి, పార్టీ ఉపాధ్యక్షుడు నరేశ్, యూత్ అధ్యక్షుడు కిరణ్, రాము, బాలాజీ, నర్సింహ, సోషల్ మీడియా ఇన్‌చార్జి బిక్కు, బానోత్ రవి తదితరులు ఉన్నారు.

# మహిళా ప్రయాణికులకు వసతులు కల్పించాలి

- కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య
- ఆర్టీసీ ఉచిత ప్రయాణంలో కల్పిస్తున్న సౌకర్యాల పరిశీలన

కండక్టర్‌కు సూచనలిస్తున్న కలెక్టర్ శివలింగయ్య

జనగామ చౌరస్తా, డిసెంబర్ 12 : ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వసతులు కల్పించాలని కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య సూచించారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఇతర ప్రాంతాలకు ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళలకు అందుతున్న సౌకర్యాలపై కలెక్టర్ శివలింగయ్య ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ప్రయాణికులతో కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకాన్ని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత బస్సు ప్రయాణం సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా ప్రయాణికులు ఆహ్లాదకరమైన వాతావరణంలో తమ ప్రయాణం కొనసాగించేలా వారికి సహకరించాలని కండక్టర్లను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 52వేల మంది మహిళా ప్రయాణికులు మహాలక్ష్మి పథకం ఉపయోగించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం వీ జ్యోత్స్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి..

జనగామ చౌరస్తా : జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో వేగం పెంచాలని కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీరాజ్, మిషన్‌భగీరథ, పట్టణ మున్సిపల్ అధికారులతో కలిసి అభివృద్ధి పనులు, పారిశుధ్యం, తాగునీటిపై కలెక్టర్ శివలింగయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ తడి-పొడి చెత్తను వేరు చేస్తూ గ్రామాలు, పట్టణంలో పారిశుధ్య పనులు చేపట్టాలని చెప్పారు. ప్రజలకు అవసరమైన తాగునీరు, కరెంట్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (ఇన్‌చార్జి) సుహాసిని, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, మిషన్ భగీరథ ఈఈ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ (ఇన్‌చార్జి) చంద్రమౌళి పాల్గొన్నారు.

## విద్యార్థికి రూ.70వేల ఆర్థిక సాయం

చిల్పూరు, డిసెంబర్ 12 : మండలంలోని దేశాయితండాకు చెందిన భూక్యా కోటేశ్వర్ పెంబర్తి ఏకశిల టెక్నో స్కూల్‌లో మూడో తరగతి చదువుతున్నాడు. కోటేశ్వర్ కొద్దిరోజులుగా అరుదైన వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో ఏకశిల చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి విద్యార్థి చికిత్స నిమిత్తం రూ.70వేల ఆర్థిక సాయాన్ని తల్లిదండ్రులకు మంగళవారం అందజేశారు. విద్యార్థి పూర్తిగా కోలుకున్న తరువాత 10వ తరగతి వరకు ఉచిత విద్యను అందిస్తానని తిరుపతిరెడ్డి హామీ ఇచ్చారు. తిరుపతిరెడ్డికి కోటేశ్వర్ తల్లిదండ్రులు భూక్యా రాజునాయక్, చిట్టెమ్మ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ గౌరు సువిజారెడ్డి, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కేడీ స్వర్ణరాజ్, ఇన్‌చార్జి కే రాంప్రసాద్, ఉపాధ్యాయులు నవీన్, రాజేందర్, ప్రశాంత్, ప్రియాంక, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థి తల్లిదండ్రులకు ఆర్థిక సాయం అందజేస్తున్న తిరుపతిరెడ్డి

## వేంకటేశ్వరుడికి 108బంగారు పద్మాలతో ప్రత్యేక పూజ

చిల్పూరు,డిసెంబర్ 12 : మండల కేంద్రంలోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో అష్టాదశ పాద పద్మారాధన పూజను మంగళవారం అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి వారిని సుందరంగా అలంకరించారు. అనంతరం స్వామి వారికి తిరుపతిలో జరిగే విధంగా 108 బంగారు పుష్పాలతో అష్టాదశ పాద పద్మారాధన పూజను నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఈవో బీ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ ప్రతి మంగళవారం అష్టాదశ పాద పద్మారాధన పూజా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. పూజలో పాల్గొనాలనుకునే భక్తులు రూ.516లు చెల్లించి పూజలో పాల్గొనాలని వారు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ శాశ్వత దాత, దేవస్థానం మాజీ డైరెక్టర్ సంగోజు లక్ష్మీమోహన్, వెంకటేశ్వరపల్లె సర్పంచ్ తోకల దివాకర్‌రెడ్డి, ఆయల డైరెక్టర్లు కుంచాల సంపత్‌రాజ్, రవీందర్‌రెడ్డి, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది రమేశ్, వీరన్న, కృష్ణ, మహేశ్, మల్లికార్జున్, విశాల్, రాజశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

స్వామివారి పూజలో పాల్గొన్న అర్చకులు, భక్తులు

ఎమ్మెల్యే కడియంకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

## కడియంను కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు

లింగాలఘనపురం, డిసెంబర్ 12 : ఎమ్మెల్యే కడియం శ్రీహరిని స్టేషన్ ఘన్‌పూర్ క్యాంపు కార్యాలయంలో లింగాలఘనపురం బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం కలిశారు. కడియం ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయనను మొదటిసారి నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి గవ్వల మల్లేశం, మండల మాజీ అధ్యక్షుడు ఏదునూరి వీరన్న, నాయకులు కేమిడి యాదగిరి, ఎండీ జానీమియా, నీలం భిక్షపతి, బెజ్జం చంద్రయ్య, చొక్కమ్మ, వేముల శ్రీనివాస్, ఎడ్ల రాజు, గట్టగల్ల రాజయ్య, మేడే తిరుమల్, గవ్వల శ్రీను, గట్టగల్ల శ్రీహరి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కడియం

## మృతుడి కుటుంబానికి కడియం పరామర్శ

రఘునాథపల్లి డిసెంబర్ 12 : మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కుసుంబా శంకర్‌రావు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకర్‌రావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో సర్పంచ్ శంకరి అనితాశ్రీనివాస్, కాంపాని నర్సింహారెడ్డి, బండి కుమార్, సదానందం, గ్రామస్తులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింటు అయిన అవినాష్ అబసో జాదవ్, తండ్రి: అబసో జాదవ్, వయస్సు: 24 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: విశ్వకర్మ వీధి, వరంగల్ గారు బొమ్మడెని కృష్ణవేణి, భర్త: ప్రవీణ్, వయస్సు: 32 సం.లు, వృత్తి: గృహిణి, నివాసం: రామన్నపేట, వరంగల్ గారితో ఈ క్రింద పేర్కొనబడిన షెడ్యూల్ దాఖలా ఆస్తి కొనుగోలు నిమిత్తము విక్రయ ఒప్పంద పత్రము చేసుకొని కొంత మొత్తం భయనగా ఇచ్చియున్నారు. కావున క్రింద పేర్కొనబడిన ఆస్తిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల నేటి నుండి ఏడూ (7) రోజులలో నాకు గాని, నా క్లయింటుకు గాని లిఖితపూర్వకంగా ఆధారాలతో సంప్రదించగలరు. గడువులోపు ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు రానిచో నా క్లయింటు మిగిలిన డబ్బులు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. గడువు తదుపరి వచ్చు అభ్యంతరాలు ఆక్షేపణలు చెల్లనేరవు మరియు అంగీకరించబడదు. బొమ్మడెని కృష్ణవేణి గారు షెడ్యూలులో చూపబడిన ఆస్తికి సంబంధించిన ఖాళీ జాగా విక్రయ దస్తావేజు డాక్యుమెంటు నెంబరు: 7660/2019 యస్.ఆర్.ఓ. వరంగల్ (ఫోర్ట్) ద్వారా ఖరీదు చేసినారు.

**షెడ్యూలు ఆస్తి:** ఉర్సు బీరన్నకుంట, కరీమాబాద్, వరంగల్ జిల్లాలో ఇంటి నెం. 17-2-283/3, (ప్లాట్ నెం. 5) సర్వే నెం. 460, ఉర్సు గ్రామం, ఖిలా వరంగల్ మండలం, వరంగల్ జిల్లాలోనిది, మొత్తం విస్తీర్ణం: 100.00 చదరపు గజాలు గల దానికి హద్దులు: తూర్పు: 15 ఫీట్ల రోడ్డు, పడమర: కె. పెద్ద మల్లయ్య గారి ఇల్లు, ఉత్తరం: ప్లాట్ నెంబరు: 4, దక్షిణం: జి. స్వేత గారి ఇల్లు.

గమనిక: ఈ ప్రకటన నా క్లయింటు కోరికమేరకు ఇవ్వనైనది.

తేది: 12-12-2023,

ఇట్లు: **మార్గం అమరేందర్,** అడ్వకేట్-నోటరీ, దేశాయిపేట్ రోడ్, యల్.బి. నగర్, వరంగల్, ఫోన్: 0870-2565304. సెల్: 9493319374.


## కృష్ణమాచార్య సిద్ధాంతికి జ్యోతిష్య ప్రవర్తక పురస్కారం

పురస్కారం అందుకుంటున్న సంపత్‌కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి

జనగామ, డిసెంబర్ 12 (నమస్తే తెలంగాణ) : జనగామలోని బాణాపురం శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు, చిన జీయర్ స్వామి ఆస్థాన సిద్ధాంతి సంపత్‌కుమార కృష్ణమాచార్యకు ప్రతిష్టాత్మక 'జ్యోతిష్య ప్రవర్తక' పురస్కారం లభించింది. శ్రీవైష్ణవ ఆగమ సంప్రదాయ సేవా సమతి (శ్వాస్) తృతీయ వార్షికోత్సవం సందర్భంగా సంగారెడ్డి శ్రీవైకుంఠపురంలోని శ్రీమహాలక్ష్మి గోదా సమేత విరాట్ వేంకటేశ్వరస్వామి (అభిష్టసిద్ధి) దివ్యక్షేత్రంలో సోమవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో జీయర్ స్వామి చేతుల మీదుగా కృష్ణమాచార్య సిద్ధాంతి జ్యోతిష్య ప్రవర్తక పురస్కారం అందుకున్నారు.

### 15న దివ్యాంగులకు

## జిల్లా స్థాయి క్రీడోత్సవాలు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 12 : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య ఆదేశాల మేరకు ఈ నెల 15న (శుక్రవారం) ఉదయం 9గంటలకు జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో దివ్యాంగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు సంక్షేమ అధికారి జయంతి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. జూనియర్స్ (10-16), సీనియర్స్ (17-35) విభాగాల్లో పోటీలు ఉంటాయని చెప్పారు. అంధులకు రన్నింగ్, షాట్‌పుట్, చెస్, బధిరులకు రన్నింగ్, షాట్‌పుట్, చెస్, క్యారమ్స్, శారీరక దివ్యాంగులకు రన్నింగ్, షాట్‌పుట్, చెస్, క్యారమ్స్, జావెలిన్ త్రో, వీల్ చైర్, బుద్ధి మాంద్యం వారికి రన్నింగ్, షాట్‌పుట్, చెస్, క్యారమ్స్ పోటీలు నిర్వహిస్తామని జయంతి తెలిపారు. ఆసక్తిగల దివ్యాంగ క్రీడాకారులు తమ పుట్టిన తేదీ ధ్రువీకరణ కోసం సదరం లేదా ఎస్సెస్సీ సర్టిఫికెట్, ఆధార్ కార్డుతో హాజరుకావాలని తెలిపారు.